www.jananinadam.com

RNI NO:TGTEL/25/A0870

Follow :

జనినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జనినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్నిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

శనివారం 22 -08- 2026

సంపుటి : 2 సంచిక : 115

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from ,Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



మల్లికార్జున్ ఖర్గే కి ఫిర్యాదు చేసిన

ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి 21: విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేసిన మల్లికార్జున్ ఖర్గేవనపర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులతో కలిసి శుక్రవారం ఢిల్లీలో ఖర్గే గారి నివాసంలో ఆయనను కలిసి ఫిర్యాదు చేశారు ఎమ్మెల్యే మేఘారెడ్డి.కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీఫార్మ్‌ను డబ్బులకు అమ్ముకున్నదంటూ, ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర



త్రిశక్తి ఆలయంలో ఘనంగా

సామూహిక కుంకుమార్చన

మెట్ పల్లి 21: శ్రావనమాస శుక్రవారం రోజున స్థానిక త్రిశక్తి ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి, దుర్గామాత, సరస్వతీ త్రిశక్తి అమ్మవార్లకు ఉదయం పంచామృతాలతో అభిషేకం చేసి, విశేషపూజలు నిర్వహించారు. తదనంతరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని త్రిశక్తి అమ్మవార్లకు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తదువరి అర్చకులు భక్తజనులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావన పెళ్లి రాజారాం,ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

సిఎం అమెరికా పర్యటన రద్దు...



2వ పేజీలో...

లండన్లో పర్యట ముగిం చుకుని రానున్న రేవంత్

హైదరాబాద్, ఆగస్ట్ 21:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయ్యింది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది.

పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి

నిరసనకు దిగిన రాహుల గాంధీ

న్యూఢిల్లీ, ఆగస్ట్ 21: పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిరసనకు దిగారు. ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు తెరతీశారు. సంసద్ యాత్ర సందర్భంగా పెల్లెట్ గన్ ప్రయోగంతో తనకు గాయాలయ్యాయని సాహిల్ లోచాబ్ అనే యువకుడు ఆరోపించాడు. ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాను ఎన్ని సార్లు కోరినా పోలీసులు లక్ష్యపెట్టడం లేదని ఆరోపించాడు.




2వ పేజీలో...

కొండా సురేఖపై కాంగ్రెస్ పార్టీలో

తీవ్ర వ్యతిరేకత...

కాకరేపుతున్న సురేఖ కూతురు సుష్మిత వ్యాఖ్యలు

సిఎం సహా నేతలంతా చర్యలకు పట్టు



హైదరాబాద్, ఆగస్ట్ 21: మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్ గా తీసుకొ న్నట్లు నమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్లో తీవ్ర స్థాయిలో చర్చనీయా ంశంగా మారాయి. క్రమశిక్షణా రాహి త్యంగా భావించి నోటీ సులివ్వడంతో పరిమితం కాకుండా చర్య లకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు సురేఖ పార్టీ నుంచి వెళ్లిపోవడం మంచిదని పలువురు ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోక ముందే తప్పుకో వాలన్నారు, ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీ యాంశంగా మారాయి. బుధవారం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమా వేశంలో పాల్గొన్న సీఎం గురువారం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు.

2వ పేజీలో...

సిఎం అమెరికా పర్యటన రద్దు వెనుక బీజేపీ కుట్ర

– రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు



హైదరాబాద్21: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడం వెనుక బీజేపీ నేతల కుట్రలు ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు ఆరోపించారుశుక్రవారం బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనే "వికసిత్ భారత్" లో తెలంగాణ రాష్ట్రం ఉండొద్దనే కుట్రలు ఉన్నాయని తమకు అర్థం అవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్న తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టింస్తోందని విహెచ్ ఆరోపించారు.మెజారిటీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జనాభా దామాషాలో న్యాయం జరగాలన్న రాహుల్ గాంధీగారి లక్ష్యం కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.కేంద్రం చేపట్టే జనగణన గణాంకాల్లో ఓబీసీ జనాభా లెక్కలు చూపకుండా బీజేపీ మోకాలడ్డుతుందని విహెచ్ విమర్శించారు.అచిఅ లో నిర్ణయం తీసుకున్న ప్రకారం ఈ నెల 25వ తేదీన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓబీసీ మహాసభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి..

కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్..!

కొండా సురేఖపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆగ్రహం 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీల భేటీ సుస్మిత వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ

వ్యాఖ్యలను సురేఖ ఖండించకపోవడంపై అభ్యంతరం



హైదరాబాద్21: తెలంగాణ కాంగ్రెస్లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రోజురోజుకూ ముదురుతోంది. ఈ అంశంపై ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలకు చెందిన 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు సీఎల్పీ వేదికగా సమావేశమై చర్చించారు. అనంతరం కొండా సురేఖను రాష్ట్ర మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ను టార్గెట్ చేస్తూ కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఆమె వ్యాఖ్యలపై పార్టీ అధిష్టానం ఇప్పటికే ఆగ్రహంతో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు కూడా సురేఖకు వ్యతిరేకంగా గళం విప్పారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యేలు మీడియా సమావేశంలో మాట్లాడారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ ఇప్పటివరకు ఖండించకపోవడాన్ని ఎమ్మెల్యేలు తీవ్రంగా తప్పుబట్టారు. మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలపై బాధ్యత వహించాల్సిందేనని అభిప్రాయపడ్డారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగాఉంటాం



సూర్యాపేట, ఆగస్ట్ 21: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే బిగదీష్ రెడ్డిని కలిసి తమ సమస్యలను శ్రీరామ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయంపై పోరాడాలని విద్యార్థులు సూచించారు.ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరిగే విధంగా తీసుకున్న శక్తి స్కీం నిర్ణయాలను వెంటనే ఉపసంహరించు కోవాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు తమ పక్షాన పోరాడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ మంత్రిని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జగదీష్ రెడ్డి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ప్రజాపాలనలో ప్రభుత్వ కార్యాలయాలకు నూతన శాశ్వత భవనాలు

ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు



జగిత్యాల21: దశాబ్దాలుగా అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దే భవనాల్లోనే పరిపాలన కొనసాగుతూ వస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పొంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఇదే పరిస్థితి. గత పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన పాలకులు వీటిని పట్టించుకున్న పాపనపోలేదు. దీంతో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు వేగవంతమైన, మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించాలనే గొప్ప సంకల్పంతో సమీకృత శాశ్వత భవనాలే పరిష్కార మార్గమని నూతన ప్రభుత్వ కార్యాలయాల భవనాలకు ప్రజాప్రభుత్వం శ్రీకారంచుట్టిందని అన్నారు. అందులో భాగంగా ఈరోజు జగిత్యాల జిల్లాలో సహచర మంత్రి మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్ రమణ , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులు , జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో

ఎంపి ఈటల పర్యటన



2వ పేజీలో...

కొల్తూరు 21: కొల్తూరు గ్రామంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పర్యటించారు. పారిశ్రామిక కంపెనీల వ్యర్థాలతో కలుషితమైన నీటితో కుంటలు మరియు చెరువులు కాలుష్య కూపంగా మారి అందులో ఉన్న చేపలు మరియు నీటి తాగనీకి వచ్చే పశు సంపద ఇతర వన్యప్రాణులు మృతి చెందుతున్నాయని తెలియడంతో చెరువు దగ్గరికి వెళ్ళి స్వయంగా పరిశీలించిస్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి పారిశ్రామిక వ్యర్థాలు చెరువుల్లోకి రాకుండా కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమలు కూడా ట్రీట్మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు చేసుకొని కలుషిత నీళ్ళు బయటికి రాకుండా చూసుకోవలసిన బాధ్యత వారి మీద ఉందని లేదంటే ప్రజాగ్రహానికి గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ జీడిమెట్ల కెమికల్ ఇండస్ట్రీ ఏరియా,

ప్రజాపాలనలో ప్రభుత్వ కార్యాలయాలకు నూతన శాశ్వత భవనాలు

మొదటిపేజీ తరువాయి...

కలిసి పలు ప్రభుత్వ నూతన కార్యాలయాల భవనాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల మున్సిపాలిటిలో రూ. 2.25 కోట్లతో నిర్మించనున్న ఆర్డీఓ కార్యాలయం, రూ. 2.25 కోట్లతో మెట్పల్లి మున్సిపాలిటిలో నిర్మించే ఆర్డీఓ కార్యాలయం, అదేవిధంగా రూ. 2.25 కోట్లతో ఎండపల్లిలో, రూ. 2.25 కోట్లతో భీమారం లో నిర్మించనున్న తహసిల్దార్ కార్యాలయాలతో పాటు రూ. 1.40 కోట్లతో ముత్యంపేటలో నిర్మించనున్న మల్యాల సబ్రిజిస్ట్రార్ కార్యాలయం, రూ. 1.40 మెట్పల్లి సబ్రిజిస్ట్రార్ కార్యాలయ నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశామని అన్నారు.ఇప్పటికే హైదరాబాద్ ఊఓఅ పరిధిలో అత్యంత అధునాతన హంగులతో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. వీటిని కూడా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సకాలంలో పనులు పూర్తి చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంతరి సూచించారు.



ఎంపి ఈటల పర్యటన

మొదటిపేజీ తరువాయి...

జీనోమ్ వాలీ, తుర్కపల్లి, జవహర్ నగర్ డంప్ యార్డు నుంచి వచ్చిన మురుగునీరు, వాసన వల్ల ఈ ప్రాంత ప్రజల జీవనం దుర్భరంగా మారింది. – వీచే గాలి విషం అయ్యింది.– చర్మం దద్దుర్లు, ఊపిరితిత్తుల వ్యాధులు, అబార్షన్లు, క్యాన్సర్, పశువులు ప్రెగ్నెంట్ అవ్వడం లేదు.– ఒక్కమాటలో చెప్పాలంటే వీరు నరకంలో బ్రతుకుతున్నారు.– ఇవి మురికి కూపాలు కావు, ప్రాణాలు తీస్తున్న నరక కూపాలుగా మారాయి. – ఇంత టెక్నాలజీ వచ్చినా, నిబంధనలు వచ్చినా రసాయన వ్యర్థాలను అరికట్టలేక పోతున్నారు. – ప్రతి పరిశ్రమలో ట్రీట్మెంట్ ప్లాంట్ పెట్టాలి కానీ కొద్దిమంది ఫార్మా కంపెనీల యాజమాన్యాలు బోర్లు వేసి ఆ రసాయన వ్యర్థాలను భూమిలోకి పంపిస్తున్నారు. డ్రైనేజీ లలో వదిలి పెడుతున్నారు. – దీనివల్ల చెరువుల్లో ఉన్న చేపలు, వాటిని తిన్న కొంగలు, పక్షులు చనిపోతున్నాయి. నీళ్లు తాగి పశువులు చనిపోతున్నాయి.– కొల్తూరు గ్రామంలో జీనోమ్ వ్యాలీ నుండి వచ్చిన రసాయన వ్యర్థాల వల్ల దాదాపు 15 లక్షల రూపాయల విలువైన చేపపిల్లలు చనిపోయాయి. ఈ చేపలు పెరిగితే కోటి రూపాయల సంపద. 250 కుటుంబాలు ఈ చేపల మీద ఆధారపడి ఉన్నాయి. కళ్ళముందే చనిపోతుంటే వీరు విలవిలలాడుతున్నారు. – ఫార్మాకంపెనీల వల్ల మాకు ఉపాధి దొరుకుతుంది అనుకున్నాం, కానీ వీటివల్ల మా ప్రాణాలే పోతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు.– కిడ్నీ డయాలసిస్, అబార్షన్ వల్ల ఈ ఊరు వాళ్ళు ఇబ్బంది పడుతున్నారు. – సంపాదన అంతా ఆసుపత్రులకే అవుతుంది. – పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు పెద్ద కంపెనీ వారు ఇచ్చే డబ్బులకు మరిగి పేదలు చచ్చిపోతున్న పట్టించుకోవడం లేదు.– ఈ ప్రాంత ఎంపీ గా అవసరం అయితే డిల్లీ వరకు కంప్లైంట్ చేస్తాం..– దీనికి శాశ్వత పరిష్కారం అందించేవిధంగా చర్యలు తీసుకుంటాము.

మల్లికార్జున్ ఖర్గే కి ఫిర్యాదు చేసిన

ఎమ్మెల్యే మేఘారెడ్డి

మొదటిపేజీ తరువాయి...

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పై చర్యలు తీసుకోవాలనీ కోరారు.ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదు పై సానుకూలంగా స్పందించిన ఆయన పూర్తిస్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నీట్ (పీజీ) పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ భవేష్ మిశ్రా

నిజామాబాద్, ఆగస్టు 21: ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్(పీ.జీ) పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. ఈ నెల 30న జరుగనున్న నీట్ (పీజీ)–2026 పరీక్షను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిలాలో నీట్(పీ.జీ) పరీక్షకు 265 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అర్సపల్లిలోని ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ లో 175 మంది, మల్లారంలోని షిఫ్ట్ టెక్నాలజీస్ సెంటర్ లో 90 మంది పరీక్షకు హాజరవుతారని కలెక్టర్ వివరించారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. కాగా, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని నీట్(పీ.జీ) పరీక్ష నిర్వహణలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు తదితరులు పాల్గొన్నారు



గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు

పొంగులేటి శ్రీనివాస్ కి ఘన స్వాగతం పలికిన జువ్వాడి నర్సింగారావు

మెట్ పల్లి,ఆగష్టు 21: మెట్ పల్లి కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి కోరుట్ల నియోజకవర్గ పరిధిలో జువ్వాడి నర్సింగ్ రావు స్వాగతం పలికారు. జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా మెట్పల్లి పట్టణంలోని జువ్వాడి నర్సింగ్ రావు గారి నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గంలోని ఆర్. డి . ఓ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని జువ్వాడి నర్సింగ్ రావు మంత్రి గారిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. అదే విధంగా మెట్పల్లి పట్టణంలోని 8వ వార్డులో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జువ్వాడి నర్సింగ్ రావు గారితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గార్ల తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జువ్వాడి నర్సింగ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమావేశంలో జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ, కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల, మెట్పల్లి రెండు మున్సిపాలిటీలు ఉన్నందున, నియోజకవర్గ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను అదనంగా మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని కోరారు.కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల అవసరాల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందించాలని జువ్వాడి నర్సింగ్ రావు మంత్రి గారిని కోరారు.



ఈ నెల 22వ తేదీన జిల్లాలో కోర్టులు ప్రారంభం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య

జన నినాదం మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 21 :
ఈ నెల 22వ తేదీన జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలలో కోర్టులను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమాపాక చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ ఉదయం 9.30 గంటలకు జిల్లాలోని మందమర్రి పట్టణంలో కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును, మధ్యాహ్నం 12 గంటలకు బెల్లంపల్లి పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

సిఎం అమెరికా పర్యటన రద్దు..!

మొదటిపేజీ తరువాయి...

ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్ పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంబిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్ను ఖరారు చేశారు. ప్రస్తుతం లండన్లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం



పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి

మొదటిపేజీ తరువాయి...

ఈ క్రమంలో రాహుల్ గాంధీ నేడు సాహిల్ లోచాబ్ను వెంట తీసుకుని పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. తొలుత రాహుల్ గాంధీ కాన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్కు వెళ్లారు. అయితే, న్యూఢిల్లీ డీసీపీ సచిన్ శర్మ పార్లమెంటు స్ట్రీట్ పీఎస్లో ఉన్నారని తెలియడంతో అక్కడకు వెళ్లారు. పెం–లలెట్ గన్ తో దాడి ఘటనపై దర్యాప్తు ఎంత వరకూ వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ రాహుల్ గాంధీ అకస్మాత్తుగా రావడంతో పోలీసులు ఒకింత ఆశ్చర్యపోయారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మాత్రం వారు తిరస్కరించారు. దీంతో, పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు. సంసద్ ఛలో యాత్ర సందర్భంగా పార్లమెంటుకు సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది విద్యార్థులపై పెం–లలెట్ గన్తో కాల్పులు జరిపారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే, ఢిల్లీ పోలీసులు మాత్రం ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. సీఆర్పీఎఫ్ కూడా ఇప్పటివరకూ స్పందించలేదు.



కొండా సురేఖపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర వ్యతిరేకత...

మొదటిపేజీ తరువాయి...

దిల్లీలో ఉన్నప్పుడే కొందరు ముఖ్యనా యకులతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్య మంత్రితోనూ, మరికొందరు మంత్రుల తోనూ మాట్లాడినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. చర్యలు తప్పవని హెచ్చరిం చినట్లు తెలిసింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ బుధవారం మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరో పణలకు తానెలా బాధ్యురాలినని గురు వారం సమాచారం ఇచ్చారు. మూడ్రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. సమ్మక్క–సారలమ్మను దర్శించుకోవడంతో పాటు ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరునటి రోజే కొండా సురేఖ కుమార్తె వరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో నభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి పైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. ఇదే సమయంలో మంత్రి మాజీ ఓఎస్డీ సుమంత్పై గురువారం కేసు నమోదైంది. ఓ వ్యాపారిని బెదిరించి దాడిచేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో ఈ కేసును పోలీసులు నమోదు చేశారు. గతంలో ఓ వివాదంలో ఇతనిని అరెస్టు చేయడానికి ప్రయత్నించినపుడు కూడా కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఆ సమయంలో పార్టీలోని కొందరి జోక్యంతో పరిస్థితి సద్దుమణిగినా, తాజా పరిణామాల్లో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు ఇలాంటి వ్యవహారాల్లో ఆచితూచి అడుగేయాలనే అభిప్రాయం కూడా పార్టీలో కొందరు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ వ్యవహారం రానున్న రోజుల్లో మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో తాను పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయం అని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆమె మాటలపై వివరణ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే పార్టీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. మంత్రి వివరణను పరిశీలించాక ఏం చేయాలో ఆలోచిస్తాం' అని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. పార్టీకి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు. ఎవరికి వారు వలానా స్థానం నుంచి పోటీ చేస్తామని ప్రకటించడం సరికాదు. టికెట్లు ఇవ్వడంలో సీడబ్ల్యూసీ, అధిష్టానానిదే తుది నిర్ణయం. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్రెడ్డి ఇటీవల ప్రభుత్వంపై ఎందుకు వ్యాఖ్యలు చేశారు? ఆయన ఆవేదన ఏమిటి? అనేది అర్థం చేసుకున్నాం. ఆ నియోజకవర్గంలోని కొత్త, పాత నేతలను సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. నిషేధిత భూములకు సంబంధించిన 22ఏ పై భారాన అనవసర రాద్దాంతం చేస్తోంది. కిందిస్థాయిలో జరిగిన తప్పులను సరిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని వివరించారు.

సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యనభ్యసించే విద్యార్థులకు తీరని గోస"

స్టూడెంట్ పాసులు తీసుకున్న బస్సులు వేలకు రావాయే!"

ఎక్స్ప్రెస్, లగ్జరీలు ఆపరాయే

తూప్రాన్, ఆగస్ట్ 21: ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించే క్రమంలో వారి వారి ప్రాంతాల నుండి బస్సులు లేకపోవడంతో విద్యార్థులకు తీరని పాట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణం నుండి చేగుంట, రామాయంపేట, మెదక్ వివిధ ప్రాంతాలకు వెళ్లి విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసించాల్సి వస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆర్టీసీ బస్టాండ్లలో స్టూడెంట్ పాసులు ఇవ్వడం జరుగుతుంది, కానీ ఈ స్టూడెంట్ పాసులు అతి స్వల్ప బస్సులకే పరిమితం చేశారు, ఈ నేపథ్యంలో సమయానికి బస్సులు రాక, పూర్తిస్థాయిలో బస్సులు లేక, విద్యార్థులు తిరిగి డబ్బులు వెచ్చించి డీలక్స్, ఎక్స్ప్రెస్ వివిధ వాటిలో వెళ్లి కాలేజీలను చేరుకుంటున్నారు. కొంతమంది కండక్టర్లు స్టూడెంట్ బస్సు పాస్ అనుమతి ఉన్న విద్యార్థులకు లేదని భూకాయిస్తున్నారు. అసలు స్టూడెంట్ బస్సు పాసులు ప్రభుత్వ ఆర్టీసీ అధికారులు ఇవ్వడం ఎందుకు! సరైన సమయానికి కావలసిన బస్సులను ఏర్పాటు చేయకపోవడం ఎందుకు! అని విద్యార్థులే ప్రశ్నిస్తున్నారు.కాలేజీ గమ్యాలను చేరుకోవడానికి అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటూ కాలేజీ వరకు వెళితే సమయం మించిపోయిన పిదప అక్కడ కాలేజీల్లో అధ్యాపకులు ఆంక్షలు పెట్టడం అదో అదనపు భారంగా తయారైంది. సమయానికి బస్సులు రాలేక, సమయానికి కాలేజీకి చేరుకోలేక కాలేజీలో అధ్యాపకులు బోధించే బోధన వినలేక వందలాది విద్యార్థులు విద్యలో వెనుకబడి పోతున్నారు. తూప్రాన్ నుండి అసలు రెడ్ బస్సులు, వల్లె వెలుగు బస్సులు లేనే లేవని ప్రతిరోజు విద్యనాభ్యసించుచున్న విద్యార్థిని, విద్యార్థులు పడుతున్న పాట్లు అంతఇంత కాదు ఇకనైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు ఈ నిర్లక్ష్యపు వైఖరి ఎక్కడ ఏర్పడుతుందో దానిపైన ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి విద్యార్థులకు సరైన సమయానికి కావలసిన బస్సులను ఏర్పాటు చేయాల్సిందిగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





తిర్యాణిలో ఐటీడీఏ పీఓ సుడిగాలి పర్యటన

ఆశ్రమ పాఠశాల పునఃస్థాపనకు నివేదిక ఇవ్వాలి.. మౌలిక వసతుల కల్పనపై దృష్టి





జననినాదం,తిర్యాణి,ఆగష్టు 21: సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు శుక్రవారం తిర్యాణి మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.దంతన్‌పల్లిలో ఆశ్రమ పాఠశాల పునఃస్థాపనకు డిమాండ్ దంతన్‌పల్లి గ్రామాన్ని సందర్శించిన పీఓకు స్థానికులు గతంలో ముంపునకు గురైన ఆశ్రమ పాఠశాలను తిరిగి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన పీఓ పాఠశాల పునఃస్థాపనకు సంబంధించిన సమగ్ర నివేదికను వెంటనే సమర్పించాలని సంబంధిత డీడీని ఆదేశించారు. పాఠశాలను పునఃస్థాపించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

పంగడి మాదనలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని వినతిఅనంతరం పంగడి మాదన గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో పీఓ పాల్గొన్నారు. తిర్యాణి మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పంగడి మాదనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఏర్పాటు చేయాలని పలువురు సర్పంచులు కోరారు. గోవెన, మార్కెగూడ తదితర గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.దీనిపై పీఓ స్పందిస్తూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు చేపడతామని తెలిపారు.

విద్యార్థుల సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి

పంగడి మాదన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన పీఓ పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వదో తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు నెల రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిర్దిష్ట లక్ష్యాలతో బోధన చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అదనపు బోధనా చర్యలు చేపట్టాలని సూచించారు.చింతల మాదార జలపాతం వద్ద సమస్యలపై ఆరాఅనంతరం చింతల మాదార జలపాతాన్ని పీఓ సందర్శించారు. జలపాతం పరిసర ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ రాధాబాయి, స్థానిక గిరిజనులతో మాట్లాడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో డీడీ జాదవ్ అంబాజీ, ఏసీఎంఓ ఉద్ధవ్, ఎంపీడీఓ, తహసీల్దార్, సర్పంచ్ రాధాబాయి, సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 21: వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా మేనేజర్లతో వానాకాలం 2026-27కు సంబంధించి ధాన్యం సేకరణ, నిల్వలు, సిఎంఆర్ బియ్యం సరఫరా తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిషనర్ మాట్లాడుతూ వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు జిల్లాలో అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి, వాటిని అన్ని విధాలుగా సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు సమావేశాలు నిర్వహించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమ వద్ద ఉన్న సి.ఎం.ఆర్. బియ్యాన్ని త్వరితగతిన ప్రభుత్వానికి అందజేయాలని, నిర్దేశిత గడువులోగా సి.ఎం.ఆర్. బియ్యం అందజేయని మిల్లర్లపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సి.ఎం.ఆర్. బియ్యం బకాయిలను చెల్లించకుండా డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కఠినంగా చర్యలు చేపట్టాలని, బకాయిల వసూళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాసంగి 2022-23కు సంబంధించిన వేలం ధాన్యం బకాయిలను నిర్ణీత గడువులోగా పూర్తిగా చెల్లించాలని, గడువులోగా బకాయిలు చెల్లించని సంబంధిత వ్యక్తులు/మిల్లర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలోని ఎఫ్.పి. షాపులలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యాన్ని నిబంధనల ప్రకారం వేలం వేయడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని తెలిపారు. వానాకాలం ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేస్తూ, ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ జిల్లాలో పరి ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పూలాజీ బాబా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మూడు రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చే అవకాశం..

అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్





జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 21: జైనూర్ మండలం పట్నాపూర్‌లో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ పూలాజీ బాబా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి వివిధ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పట్నాపూర్‌లోని పూలాజీ బాబా సంస్థానంలో జరిగే జయంతి ఉత్సవాలకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. రహదారి మరమ్మతులు పూర్తి చేయాలి.ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వట్నాపూర్‌కు వెళ్లే రహదారి మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆసిఫాబాద్, ఉట్నూర్ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, వైద్య శిబిరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ నెల 30న భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్సవాల్లో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు, నిర్వహణ కమిటీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.అనంతరం పూలాజీ బాబా జయంతి ఉత్సవాల గోడపత్రికలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ ఆవిష్కరించారు. ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులు అధికారులకు, ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికలను అందజేశారు.కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, డీఎస్పీ అశోక్, విద్యుత్ ఎస్ఈ ఉత్తమ్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు ఇంగ్లే కేశవ్, నారాయణ, కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 21: జిల్లాలోని ఎంపిక చేయబడిన గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండలం పారుపల్లి, ఆయేపెల్లి గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రాఘవేంద్ర తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రీ-సర్వే పనుల పురోగతి క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా కొనసాగుతుందని, రీ-సర్వే ప్రక్రియకు రైతులు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు.రీ-సర్వే పనులను నిర్దేశిత విధానాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాబాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

అదనంగా డాక్టర్లను నియమిస్తాం

: సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు



జననినాదం,చింతలమానేపల్లి,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 21: మండలంలోని బాలాజీ అనుకోడా రైతు వేదికలో ఈరోజు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ బాబా పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం ఒక్క డాక్టర్ మాత్రమే ఉన్నారని, అదనంగా డాక్టర్లను నియమించి మెరుగైన వైద్య సేవలను అందిస్తామని తెలిపారు. మండలంలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని తెలిపారు.గూడెం వద్ద 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయిందని, గుడ్లబోరి గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం సాగుతోందని, ఈ రెండు సబ్‌స్టేషన్లు అందుబాటులోకి వస్తే మండలంలో చాలావరకు లో వోల్టేజ్ మరియు బ్రేక్ డౌన్ సమస్య తీరుతుందని తెలిపారు.బాబాసాగర్ – గూడెం మధ్యలో ఊంఓ ఫేస్ ఎ లో బీటీ రోడ్ మంజూరు అయిందని తెలిపారు.సర్పంచులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, తాసిల్దార్ ప్రకాష్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మెషిన్

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 21: జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పించేందుకు "ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పంపిణీ పథకము" క్రింద ఆటోమేటిక్ కుట్టు మిషన్ లను 100 శాతం రాయితీతో అందించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు http://tgobmms.cgg.gov.అఅ వెబ్ సైట్ ద్వారా సెప్టెంబర్ 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, నిరుద్యోగ మహిళలు, పేదలు, నిరాదరణకు గురైన వితంతు, ఒంటరి, వికలాంగులకు, అనాద మహిళలకు, టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికేట్ ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెల్లరేషన్ కార్డు / ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, కనీస అక్షరాస్యత 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రము కలిగి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయము గ్రామీణులకు 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ వాసులకు 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. 2023-24 సంవత్సరంలో బి.సి. ఓకేషనల్ స్కీమ్ స్వయం ఉపాధి పథకం క్రింద ఆర్థిక లబ్ధి పొందిన వారు అర్హులు కారని, పథకము మంజూరు కొరకు దరఖాస్తుదారులు డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత కుల, ఆదాయ, నివాసం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యా అర్హతలు, టైలరింగ్ శిక్షణ / అనుభవం తదితర ధృవీకరణ పత్రాలతో గ్రామీణులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, పట్టణ వాసులు మున్సిపల్ కార్యాలయంలో సెప్టెంబర్ 13వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని, అప్లోడ్ చేసిన దరఖాస్తును సంబంధిత అధికారికి సమర్పించనిచో ఆ ధరఖాస్తు పరిగణలోకి తీసుకోబడదని తెలిపారు.

నిస్సహాయ జీవితం.. అక్షరాల్లో ఆవిష్కారం





జననినాదం,మందమర్రి21: సమాజంలోని నిస్సహాయతను అక్షరాల్లో ఆవిష్కరించిన సీనియర్ పాత్రికేయుడు, కవి మట్టె రవీందర్ రచనకు మరోసారి గుర్తింపు లభించింది. ఆయన రాసిన 'నిస్సహాయ జీవితం' కవిత అక్షయ సాహితీ సంస్థ ప్రచురిస్తున్న 'తీరు తీరు పూలు' సాహిత్య సంచికలో ముద్రణకు ఎంపికైంది. ఈ నెల 23న లక్షెట్టిపేటలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆదివారం జరిగే కార్యక్రమానికి ప్రముఖ రచయిత, చరిత్ర పరిశోధకుడు డాక్టర్ తుమ్మల దేవ్‌రావు ముఖ్య అతిథిగా, ప్రముఖ రచయిత్రి నీలాదేవి పుస్తక పరిచయకర్తగా హాజరుకానున్నారని అక్షయ సాహితీ సంస్థ అధ్యక్షుడు న్యూటెంకి రవీందర్, ప్రధాన కార్యదర్శి వేనంక చక్రవర్తి తెలిపారు. సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 21: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. లింగయ్యపల్లె గ్రామపంచాయితీ కార్యదర్శి వరలక్ష్మి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఓ వ్యక్తి ఇంటి నిర్మాణానికి అనుమతి కోసం రూ.11 వేలు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు సమాచారం. లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు.. పంచాయతీ కార్యదర్శిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనతో జన్నారం మండలంలో కలకలం రేగింది.

భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతం



జననినాదం,తిర్యాణి 21: మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్రత కథను విని, సుమంగళులు తోరాలు కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సంఘం మహిళాలు మాట్లాడుతూ కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రతి ఏటా వరలక్ష్మి వ్రతాన్ని సామూహికంగా నిర్వహిస్తున్నమని, భక్తిభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆధ్యాత్మిక సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 21: ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం ద్వారక గ్రామంలో కొనసాగుతున్న ఎస్.టి. బాలుర వసతి భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎస్.టి. వసతి గృహ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకొని, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనుమలిస్ వారికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఓ.పి. రిజిస్టర్, వార్డు, ల్యాబ్, మందుల నిల్వలను పరిశీలించి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, వైద్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న గర్భిణుల ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు విధులలో అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులలో సాధారణంగా నమోదు అయ్యే



వ్యాధుల వివరాలను తెలుసుకొని వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాల, భోజన శాల, వసతి గదులను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అనంతరం జన్నారం మండలం కిష్టాపూర్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన ఇతర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓ.పి. రిజిస్టర్, వార్డు, మందుల లభ్యత, వైద్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ల హాజరు, అందుబాటులో ఉన్న వైద్య సేవలపై వివరాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల తహసిల్దార్ తో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనుమలిస్ వారికి నిబంధనల ప్రకారం నోటీసుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దండేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



జయశంకర్ భూపాలపల్లి.ఆగస్టు 21:అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులు, ప్రసూతి విభాగం, ఐసీయూ, రక్త పరీక్షల ల్యాబ్‌లను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ఆనువత్రిలోని సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో బాధపడుతూ వైద్యసేవలకు వచ్చే ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రంగా ఉందని అభినందించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్త నియామకాల ద్వారా వైద్యులు, సిబ్బంది అందుబాటులోకి రావడం, మాతా శిశు సంరక్షణ సేవలు, ప్రసవాల సంఖ్య పెరుగుతుండటం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

రోగుల నమూనాలను టీ-హబ్‌కు పంపించి పరీక్షల నివేదికలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యాధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారు.బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలు కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. కోసం ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్లు (×ూ=) మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.వార్డుల్లో ర్యాక్‌లు, డిస్పోజల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అల్ట్రాసౌండ్ మిషన్ ప్రోబ్ సమస్యను పరిష్కరించి, యంత్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి



తీసుకురావాలని ఆదేశించారు.మహదేవ్‌పూర్ సామాజిక ఆనువత్రిలో గైనకాలజిస్ట్, నియామకానికి మీకు తెలిసిన మిత్రులు ఉంటే నియామకానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. పాము, తేలు వంటి విష జంతువుల మందులు, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ తనిఖీలో ఆనువత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ వసంత రావు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

జిల్లా కలెక్టర్లు, నీటి పారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ మంత్రి సమీక్ష



నిజామాబాద్, ఆగస్టు 21: రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, నీటి పారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లు విడుదల చేసిందని తెలిపారు.కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. నిర్వాసితులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ భవేష్ మిశ్రా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాళేశ్వరం జోన్ క్లస్టర్--జ పోలీస్

క్రీడా పోటీలను ప్రారంభించిన సీపీ అంబర్ కిశోర్ ఝా



గోదావరిఖని21: రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఆర్‌సీఓ క్లబ్‌లో నిర్వహిస్తున్న 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 క్లస్టర్--జ కాళేశ్వరం జోన్ పోలీస్ క్రీడా పోటీలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ పోటీల్లో షటిల్ బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్,టేబుల్ టెన్నిస్ క్రీడల్లో ఓపెన్ కేటగిరీతో పాటు 18--30, 40ం మరియు 50ం వయస్సు కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పోలీస్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులు వచ్చే నెల 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో కాళేశ్వరం జోన్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు.ఈ నందర్భంగా సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, టీమ్‌వర్క్, పరస్పర సహకారం,నిరంతర సాధనతో పాటు తమ లోపాలను గుర్తించి సరిదిద్దుకోవడం ద్వారా విజయాలు సాధించవచ్చని అన్నారు.పోలీస్ విధుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం,జట్టు స్ఫూర్తి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.క్రీడలు పోలీస్ సిబ్బందిలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వానం, సమన్వయం,జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని పరస్పర విశ్వాసంతో సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు.క్రీడల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం, అవసరమైన మద్దతు అందిస్తామని సీపీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ--అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, పెద్దన్న,రమేష్, మల్లేశం,ఆర్ఎస్ఐలు వెంకట్,శివ తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లిలో వరుస చోరీలు నిందితుడు అరెస్ట్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:నాగర్ కర్నూల్ తాళం వేసిన ఇళ్లల్లో వరుసచోరీలకు పాల్పడుతున్న నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. శాయిన్ పల్లి గ్రామానికి చెందిన కసరి శివకుమార్ (23) మేస్త్రీ, కరెంట్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వచ్చిన డబ్బులతో స్నేహితులతో కలిసి మద్యం, దుబారా అలవాట్లకు బానిసయ్యాడు. ఈ క్రమంలో డబ్బు కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు.గ్రామంలో తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించేవాడు. పగటి పూట రెక్కీ నిర్వహించి, ఇనుప రాడ్, గడ్డపారతో తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టేవాడు. ఇంట్లో ఉన్న బంగారం, వెండి, నగదును దోచుకుని, సొమ్మును తన ఇంట్లో తల్లికి తెలియకుండా పెట్టెలో దాచేవాడు. వచ్చిన డబ్బులను జల్సాలకు వాడుకునేవాడు. ఇలా శాయిన్ పల్లిలో గ్రామంలో 5 ఇళ్లలో, మమ్మాయిపల్లిలో 2 ఇళ్లలో మొత్తం 7 చోరీలు చేశాడు. నిందితుడి నుంచి మొత్తం 25.1 తులాల బంగారం, 182 తులాల వెండి, ఒక మొబైల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులను ఛేదించడంలో చాకచక్యంగా పనిచేసిన ఎస్ఐ ఎస్.కె. శంషోద్దీన్, పీసీ భీముడు, హెసి రమేష్, హెసి శివ లను సీఐ అభినందించారు. ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లేటప్పుడు పొరుగువారికి, బీట్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇంట్లో బంగారం, వెండి, నగదు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలి అని సీఐ సూచించారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



జయశంకర్ భూపాలపల్లి.ఆగస్టు 21: చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రెవెన్యూ, ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులతో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ, కాలువల నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పనుల్లో జాప్యం లేకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో వేగవంతం చేయాలని సూచించారు. భూ సేకరణకు సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూ సేకరణకు అవసరమైన భూముల సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, సర్వేకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అందచేయాలని ఆదేశించారు. కాలువల నిర్మాణ పనులతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలను శాఖల మధ్య సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలా రెవెన్యూ, ఇరిగేషన్, సంబంధిత సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. పనుల పురోగతిపై నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం ఆర్డీఓ రవీందర్, తహసీల్దార్లు, ఇరిగేషన్ ఇంజినీర్లు, మెగా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460